# భూ నిర్వాసితులకు త్వరితగతన పరిహారం పంపిణీ

**ఉమ్మడి జిల్లాలో పూర్తి ఆయకట్టుకు సాగునీరు.**
**ప్రజా పాలనలో యుద్ధ ప్రాతిపదికన పథకాలు.**
**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.**

**నాగర్ కర్నూల్ మే 19 (స్కై న్యూస్)** ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాసితులకు వెంటనే పరిహారం అందించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించినట్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు మంగళవారం ముఖ్యమంత్రితో ఉమ్మడి జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు సమావేశం నిర్వహించి ఉమ్మడి జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులపై చర్చించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా నాగర్ కర్నూల్ రైతులకు సాగునీరు తాగునీరు అందించేందుకు రూపొందించిన పాలమూరు రంగారెడ్డి



ఎత్తిపోతల పథకం పనులను ప్రత్యేక దృష్టితో వెంటనే పూర్తి చేయాలని నిర్వాసితుల నిధులతో పాటు కాంట్రాక్టర్లకు చెల్లించవలసిన బకాయిలను కూడా వెంటనే చెల్లించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వివరించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకంతో పాటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా అందుతున్న సాగునీటి వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతాంగ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే విధంగా సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని కోరినట్లు తెలిపారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను దృష్టికి తీసుకురావడం జరిగిందని నిధులను మంజూరు చేసి అర్హులందరికీ పథకాలు అదే విధంగా చూడాలని తమను కోరారని ఎమ్మెల్యే తెలిపారు ఉమ్మడి జిల్లాతో పాటు నాగర్ కర్నూలు జిల్లాలోని ప్రజా సమస్యలను ఎమ్మెల్యేలతో కలిసి వివరించినట్లు తెలిపారు. విద్య వైద్యం ఉపాధి కల్పనపై ముఖ్యమంత్రితో చర్చించినట్లు తెలిపారు అనేక సమస్యల పరిష్కారానికి నిధుల మంజూరుకు ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తం చేసినట్లు వివరించారు

# ఓటర్ల జాబితాలో అర్హుల పేర్లు మాత్రమే ఉండాలి..



**రంగారెడ్డి జిల్లా మే 19: ( స్కై న్యూస్ )**ఈనెల 25 నుంచి తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటరు ప్రక్షాళన (సర్) కార్యక్రమంలో అర్హులైన ఓటర్లు నష్టపోకుండా అనర్హుల పేర్లు జాబితాలో లేకుండా చర్యలు తీసుకోవాలని కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోగురి పురుషోత్తం రెడ్డి అన్నారు కొందుర్గు మండల కేంద్రంలో నిర్వహించిన సర్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అర్హుల పేర్లు మాత్రమే ఉండేలా చూసేందుకే ఎన్నికల కమిషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని స్పష్టం చేశారు అనర్హుల పేర్ల తొలగింపుతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు రక్షణే లక్ష్యమని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు ప్రజల వెన్నంటే ఉండి పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు ఉమ్మడి రాష్ట్రంలో చివరిసారిగా 2002లో సర్ సర్వే నిర్వహించారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి ఇప్పుడు ఈ ప్రక్రియ చేపడుతున్నారని తెలిపారు 2002 నాటి తాజా ఓటర్ల జాబితాను వీఎల్ఓలకు అందజేశారని, వారు ప్రతి ఇంటికి వెళ్లి రెండు గణన పత్రాలను అందిస్తారని చెప్పారు ఒక ప్రతిని పూర్తి చేసి తిరిగి ఇవ్వగా, మరో ప్రతిని రశీదుగా ఓటరుకు అందజేస్తారని వివరించారు ఓటర్లు ఎన్నికల సంఘం అధికారిక వెబ్సైట్ ద్వారా కూడా గణన పత్రాలను డౌన్లోడ్ చేసుకుని ఆన్లైన్లో వివరాలు సమర్పించవచ్చని తెలిపారు ఆన్లైన్లో దరఖాస్తు చేసిన వారికీ ఇంటింటి ధృవీకరణ జరుగుతుందని చెప్పారు జులై 31న విడుదలయ్యే ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేకపోయినా, లేదా ఎన్నికల నమోదు అధికారుల నిర్ణయంపై అసంతృప్తి ఉన్నా జిల్లా మెజిస్ట్రేట్కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు సర్వేలో పాల్గొనలేని వారు జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు జరిగే అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ సమయంలో ఫామ్-6 ద్వారా తమ పేరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు కొత్త ఓటర్లు కూడా ఇదే ఫారాన్ని వినియోగించాలని సూచించారు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని కోగూరి పురుషోత్తం రెడ్డి కోరారు.

# వారం రోజుల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలి

**నారాయణపేట మే 19 (స్కైన్యూస్)** మరికల్ గురుకుల పాఠశాలలో రూ.43 లక్షలతో చేపట్టిన వివిధ మరమ్మతు పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ మరికల్ గురుకుల పాఠశాల/కళాశాలను సందర్శించారు. అక్కడ కొనసాగుతున్న శానిటేషన్, ఎలక్ట్రికల్, ఇతర నిర్మాణ పనులను పరిశీలించారు. పాఠశాలలో డ్రైనేజీ నిండిపోయిందని, కొన్ని మరుగు దొడ్ల మరమ్మతు చేయిస్తే వినియోగంలోకి వస్తాయని ప్రిన్సిపల్ నాగ మణిమాల కలెక్టర్ కు తెలపగా, ముందుగా మరుగు దొడ్ల మరమ్మతు పనులను పూర్తి చేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పాఠశాల కు చెందిన వాటర్ ట్యాంకు నిండి నీరు వృథాగా పారుతుండటం గమనించిన కలెక్టర్ వాటర్ ట్యాంకు పైపులైన్ కు ఆన్ ఆఫ్ వాల్ పెట్టించమని ప్రిన్సిపల్ కు సూచించారు. అక్కడే ఒక ఇంకుడు గుంత నిర్మించాలని ఏ పీ వో ను ఆదేశించారు. పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మతు పనులన్నీ వారం రోజుల్లో పూర్తి కావాలని ఆమె స్పష్టం చేశారు. పాఠశాల వంట ఏజెన్సీ వాళ్ళు వచ్చే నెల నుంచి వంట చేయమని, తమకు రేట్లు గిట్టుబాటు కావడం లేదని చెబుతున్నారని, పాఠశాల ప్రారంభం అయితే విద్యార్థులకు వంట వండటానికి ఇబ్బందులు ఏర్పడతాయని ప్రిన్సిపాల్ కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కలెక్టర్.. కొత్త ఏజెన్సీకి వంట బాధ్యతలు అప్పగించాలని,లేదంటే మహిళా సంఘాల సభ్యులకు ఏజెన్సీ ఇవ్వాలని సూచించారు. ఈ విషయంలో ఎంపీడీవో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పాఠశాల ప్రారంభం అయ్యేలోపు సమస్య ను పరిష్కరించాలని తెలిపారు. వంట ఏజెన్సీ, పండ్లు, గుడ్లు, ఇతర నిత్యావసర సరుకులు సరఫరా కు సంబంధించి అన్నింటికి టెండర్లు పిలవాల్సి ఉందని, ఇంకా ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని ప్రిన్సిపాల్ కలెక్టర్ కు వివరించారు. టెండర్ల ప్రక్రియ కు ఆదేశాలు వచ్చేలోపు పాఠశాల వంట ఏజెన్సీ కోసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలన్నారు.



టెండర్ల ప్రక్రియ ఎప్పుడూ ప్రారంభమైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, మరికల్ తహసిల్దార్ రామ్ కోటి, ఎంపీడీవో పృథ్వీరాజ్, పీఆర్ డీ. ఈ, ఏ. ఈ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు సహకరించాలి...

**మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం:ఎస్ ఐ రమేష్**



**తెలకపల్లి మే 19 (స్కైన్యూస్)** మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడమే లక్ష్యంగా తన వంతు కృషి చేస్తానని ఎస్సై రమేష్ తెలిపారు గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన నరేష్ విఆర్ పై వెళ్లగా మహబూబ్ నగర్ స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహించిన రమేష్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను కాపాడడంతో పాటు నేరాలను నివారించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. గ్రామాలలో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించి నేరాలను నివారించడంతోపాటు దోషులను కఠినంగా శిక్షించేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు

# మహనీయుల ఆశయాలతో ప్రజా సమస్యలపై పోరాటం..

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు**



**నాగర్ కర్నూల్ మే 19( స్కై న్యూస్)** ఎందరో మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పంజాబ్ రాష్ట్రంలోని లుధియానా ప్రాంతంలో ఏర్పడిన డివైఎఫ్ఐ ప్రజా సమస్యలు యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై నిరంతరం పోరాటం నిర్వహిస్తుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు వివరించారు మంగళవారం జిల్లా కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం యువజన సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం డివైఎఫ్ఐ అని వివరించారు. దేశ ప్రగతి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని తెలిపారు. నీళ్లు నిధులు నియామకాల కోసం పోరాట నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న పాలకుల నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు రాజు వికాస పథకం కోసం యువత దరఖాస్తులు చేసుకున్న పట్టించుకోవడం లేదన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కురుమయ్య నాయకులు రాజు గోపీనాథ్ మహేష్ అనిత మాధవి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# మార్చాడు లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ..

**దేవరకద్ర మే 19 (స్కై న్యూస్);** ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పలు కీలక సూచనలు చేసిన సీఎం తెలిపారు అన్నారు.పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయించాలని సీఎం ఆదేశించిన తెలిపారు.జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలయినంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశం చేసినట్లు తెలిపారుఅన్నారు.భూసేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా సీఎం చూస్తామన్నట్లు తెలిపారు అన్నారు.జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేసినట్టు తెలిపారు అన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశం జారీ చేసినట్లు తెలిపారు అన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఇతర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన మంత్రులు, ఎమ్మెల్యేలు తెలిపారు.మంత్రులు ఎమ్మెల్యేలు చెప్పిన ప్రతి విషయాన్ని సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు అన్నారు.జిల్లాలో సమస్యల పరిష్కారం, పనుల్లో పురోగతిపై మంత్రుల ఆధ్వర్యంలో తరుచూ నా దృష్టికి తీసుకురావాలని సీఎం తెలిపారని అన్నారు.ఈ భేటీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి





శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, రాకేశ్ రెడ్డి, వంశీకృష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్లకృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉన్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే తెలిపినట్లు తెలిపారు.

# భవన, ఇతర నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై 25న ఛలో హైదరాబాద్

**బివోసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబశివుడు.**



**చిన్న చింతకుంట మే 19 (స్కై న్యూస్);** తెలంగాణ ప్రగతిశీల భవన మరియు నిర్మాణ కార్మిక సంఘం ( టి యుసి ఐ ) అనుబంధం హెచ్74 రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 25న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగళవారం చిన్నచింతకుంట మండలం కేంద్రంలోని పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబశివుడు మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు 1996లో సంక్షేమ చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది అన్నారు. ఇట్టి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం 2008లో అమలు చేసింది అన్నారు అన్నారు. ఆ రోజు నుంచి ఈరోజు వరకు కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదు అన్నారు. పైగా రాష్ట్రంలో 25 లక్షల లేబర్ కార్డులు తీసుకోవడం జరిగింది అన్నారు. ఈ యొక్క లేబర్ కార్డు 60 ఏళ్లు దాటితే ఎటువంటి ప్రయోజనం లేదు, కార్మికులు తన జీవితకాలం ఈ దేశ సంపద పెరగడంలో తన వంతు శ్రమను చేయడం జరిగింది అన్నారు.కార్మికుడి వృద్ధాప్యంలో ఎటువంటి సంపద లేని పరిస్థితుల్లో రెక్కలు తప్ప సంపద లేనివాళ్లు కావున వీరికి కనీసం పెన్షన్ సౌకర్యము కల్పిస్తూ 9000 వేల రూపాయలుఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. అదేవిధంగా డెలివరీ మ్యారేజ్ నేటికి దాదాపు 19 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి అన్నారు. కార్మికులు సంవత్సరాల తరబడి ఆఫీసులో చుట్టూ తిరుగుతున్న నేటికీ బ్యాంకులో డబ్బు వేయలేదు అన్నారు. కావున వెంటనే క్లైమ్లను పరిష్కరించాలని కోరుతున్నాం అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం యొక్క లేబర్ ఇన్సూరెన్స్ ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం అవినీతిమయమైపోతున్న స్థితి జరుగుతుంది అన్నారు. కావున వీటిని రద్దుచేసి ప్రభుత్వమే కొనసాగించాలి తెలిపారు. అదేవిధంగా మెడికల్ టెస్ట్ల పేరుతోటి ఒక్కటి టెస్ట్ కు 2,300 చొప్పున ప్రభుత్వం బి ఓ సి నిధి నుంచి ఇస్తున్నారు తెలిపారు. ఈ టెస్టులు ఏమాత్రం కార్మికులకు ఉపయోగపడవు కావున వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. హైదరాబాదు వి ఎస్ సి నుంచి అంజయ్య భవన్ వరకు ర్యాలీ ధర్నా ఉంటుంది కావున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు దేవదానం. అడివన్న, నరసింహులు, రాజు, కోళ్ల ఆంజనేయులు, ప్రవీణు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తాం...



**బిజినేపల్లి మే 19 (స్కై న్యూస్)**దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సిపిఎం పార్టీ మొదటి కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ అన్నారు సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించాడని తన సొంత ఇంట్లో కూడా కులాన్ని అంటరానితనాన్ని వ్యతిరేకించిన మహోన్నత నాయకుడని అన్నారు కమ్యూనిస్టు విలువలకు ఒక నిలువుటద్దం లాంటివాడని అన్నారు దేశంలో కులం మతం ప్రాంతీయతత్వం పెట్రేగిపోతున్న ఈ క్రమంలో సుందరయ్య గారు నాటి కాలంలో వీటికి వ్యతిరేకంగా చేసిన కృషి నేటి కమ్యూనిస్టులు మళ్లీ అమలు చేయాలని అన్నారు భూమి పోరాటాలు నిర్మిస్తూ ప్రజలందరికీ సమాన హక్కుల కోసం పోరాడమే సుందరయ్య గారికి ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శుభాకర్ శ్రీశైలం హనుమంతు నారాయణ లక్ష్మమ్మ మల్లేష్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# దాడులు, వేధింపులు తట్టుకోలేక దళిత మహిళ ఆత్మహత్య




**రంగారెడ్డి జిల్లా మే 19: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం తంగెళ్లపల్లి గ్రామంలో దళిత మహిళ ఎద్దు చెన్నమ్మ ఆత్మహత్య చేసుకోవడం విషాదాన్ని కలిగించింది దాడులు, వేధింపులు, పోలీసుల నిర్లక్ష్యం తట్టుకోలేక చెన్నమ్మ ఇంట్లో ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు గ్రామస్తులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఎద్దు నరేష్, ఎద్దు సురేష్, లక్ష్మమ్మ, అనిత, స్వరూపలు ఇటీవల చెన్నమ్మ ఇంటి వద్దకు వెళ్లి దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి తీవ్ర స్థాయిలో అవమానాలు, బెదిరింపులు ఎదుర్కొన్న చెన్నమ్మ తన కుమారుడు సందీప్తో కలిసి మూడు రోజుల క్రితం కొందుర్గు పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది అయితే ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు సరైన చర్యలు తీసుకోలేదన్నారు నిందితులను పిలిపించినా వారు రాలేదని కేసు నమోదు విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించారని మృతురాలి కుమారుడు సందీప్ ఆవేదన వ్యక్తం చేశాడు తనకు న్యాయం దొరకదన్న బాధతో చెన్నమ్మ తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు చనిపోవడానికి ముందు ఇంట్లో ఉన్న ఒక శుభలేఖపై తన చావుకు కారణమైన వారి పేర్లు రాసి చెన్నమ్మ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు ఈ ఘటన గ్రామంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది

**పోలీసుల నిర్లక్ష్యంపై ఆరోపణలు**

ఫిర్యాదు స్వీకరించిన వెంటనే నిందితులను పిలిపించి చర్యలు తీసుకుని ఉంటే చెన్నమ్మకు ధైర్యం కలిగేదని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు గ్రామ పెద్దల రాజకీయ జోక్యం కారణంగానే బాధిత కుటుంబానికి అన్యాయం జరిగిందన్న చర్చ గ్రామంలో జరుగుతోంది ఈ ఘటనపై బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చెన్నమ్మ మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తంగెళ్లపల్లి గ్రామంలో ఫ్యాక్షన్ రాజకీయాలను తలపించే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు పోలీసులు చెన్నమ్మకు సరైన రక్షణ కల్పించి ఉంటే ఆమె ఈ అఘాయిత్యానికి పాల్పడేదే కాదని పేర్కొన్నారు చెన్నమ్మ మృతి కేసులో పోలీసుల నిర్లక్ష్యంపై ప్రత్యేక విచారణ జరిపించాలని, అవసరమైతే డీసీపీ, కమిషనర్ను కలుస్తానని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు దాడికి సంబంధించిన వీడియోలు, ఇతర ఆధారాలు ఉన్నాయని, అయినప్పటికీ పోలీసులు ఎందుకు స్పందించలేదో ఉన్నతాధికారులు సమీక్షించాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర చైర్మన్ సరిత తిరుపతయ్యకు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**జోగులాంబ గద్వాల, మే 19(స్కై న్యూస్):**తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సమాఖ్య చైర్మన్గా ఎంపికైన మాజీ జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్యను జర్నలిస్టులు ముకుందరావు, వెంకటేశ్వర్లు, సుదర్శన్ గౌడ్, రవి క్యాంప్ కార్యాలయంలో కలిసి శాలువా తో సన్మానించి బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల జీవితాలతో ఆడుకోకండి మోదీజీ



**రంగారెడ్డి జిల్లా మే 19: ( స్కై న్యూస్ )** పెట్రోల్, డీజిల్ ధరలను వరుసగా పెంచుతూ లారీ ఓనర్లు, డ్రైవర్లు, చిరు వ్యాపారుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆడుకుంటోందని లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ సాదిక్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు షాద్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా పనిచేసిన సయ్యద్ సాధిక్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడుతోందన్నారు మూడు రోజుల క్రితం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై భారాన్ని మోపిన కేంద్ర ప్రభుత్వం తాజాగా మరోసారి డీజిల్ ధరలను పెంచడం దారుణమని విమర్శించారు గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదని ఎలాంటి పరిస్థితుల్లోనైనా చమురు ధరలు స్థిరంగా ఉండేవని అన్నారు ప్రభుత్వాలు నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలు, చిరు వ్యాపారుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ధనికులకు అనుకూలంగా వ్యవహరిస్తూ సామాన్యులను రోడ్డున పడేస్తోందని సయ్యద్ సాధిక్ ఆరోపించారు వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా లారీలను ఎక్కడికక్కడ నిలిపివేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రైతులు, డ్రైవర్లు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు చమురు ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సయ్యద్ సాధిక్ హెచ్చరించారు.



## పుచ్చలపల్లి సుందరయ్య కు ఘన నివాళి

**దేవరకద్ర, అమరచింత మే 19 (స్కై న్యూస్);** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అమరచింత మండలం లోని చంద్రప్ప తాండ లొ పుచ్చల పల్లి సుందరయ్య 41వర్ధంతిని మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా సంఘశీ జిల్లా అధ్యక్షులు యస్. అజయ్ మాట్లాడుతు. 1 -మే-1913లొ నెల్లూరు జిల్లాలోని అలగని పాడు లొ బుస్వామ్యకుటుంబం లొ జన్మించిన సుందరయ్య. 19-మే-1985లొ మరణించరని గుర్తు చేశారు. దళితులకు మంచినీళ్లు ఇవ్వని కాలశీలో వారి ఇంటీ లోని బావి నిరు దళితుల కు అందించారానిభూమి లేని పేదలకు తన వాటా గా వచ్చిన దాన్ని పంచి పెట్టారని ఆయన సేవలను కొనియాడారు. పార్లమెంట్ కు సైకిల్ పై వెళ్లి ప్రజా సమస్య లపై నిరంతరం పోరాటాలకు నిలయం గా ఉన్నారని సమాజం కు నిస్వార్ధశీగా సేవ చేయాలనే సంకల్పం తో పిల్లలు కూడ వద్దు అనుకోని సమాజ సేవ కె నిరంతరం పరి తపించే వాడని అటువంటినేత ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లొ మండలఅధ్యక్షులు కె. శంకర్. రెడ్యానాయక్. బౌన్సింగ్ నాయక్. కృష్ణ నాయక్. కమలమ్మ గోవిందమ్మ. శంకరమ్మ. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ధన్వాడ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మార్చండి

**నారాయణపేట మే 19 (స్కైన్యూస్)** ధన్వాడ మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహం పూర్తిగా శిథిలావస్థ కు చేరిందని, వసతి గృహాన్ని అక్కడి నుంచి మార్చి వేరే అనువైన భవనంలోకి మార్చాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. మంగళ వారం ఆమె ధన్వాడ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం లోపల పై కప్పు పెచ్చులూడి ఉండటం, వంటగది పై కప్పు కూడా శిథిలావస్థకు చేరటం, వసతి గృహ మరుగు దొడ్లు, స్నానపు గదుల కు తలుపులు లేకపోవడాన్ని చూసిన కలెక్టర్ మరమ్మతులు చేయించినా లాభం లేదని, భవనం పూర్తిగా కూలిపోయే పరిస్థితి ఉందని, ఇక వచ్చే నెల పాఠశాలలు పునః ప్రారంభం వరకు ధన్వాడ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని వేరే చోటికి, మరికల్, లేదా నారాయణ పేట జిల్లా కేంద్రంలో విద్యార్థులకు అన్ని వసతి,సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ,లేదా ప్రైవేటు భవనంలోకి మార్చాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ అధికారి అబ్దుల్ ఖలీల్ కు సూచించారు. అలాగే ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన భవనాన్ని కూల్చి వేసి అక్కడే నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రతిపాదించాలని చెప్పడంతో ఇప్పటికే నూతన భవన నిర్మాణానికి రూ.3 కోట్ల 22 లక్షలతో ప్రతిపాదనలు పంపించడ జరిగింది అని సాంఘిక సంక్షేమ అధికారి కలెక్టర్ కు తెలిపారు. అలాగైతే ప్రస్తుతానికి ధన్వాడ ఎస్సీ బాలుర వసతి గృహం కోసం ఏదైనా అద్దె భవనాన్ని చూసి, మార్చేందుకు అన్ని



ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ తహశీల్దార్ సింధూజ, ఎంపీవో, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల సమస్యకు అప్పటికప్పుడే పరిష్కరిం చిన కలెక్టర్

**నారాయణపేట మే 19: (స్కైన్యూస్)** తమకు న్యాయం చేయాలని కోరిన అన్నదాతలకు జిల్లా పాలన అధికారి కలెక్టర్ ప్రియాంక అప్పటికప్పుడే స్పందించి పరిష్కారం చూపేందుకు సంబంధిత అధికారికి ఫోన్ చేసి అక్కడిక్కడే ఆదేశాలు జారీ చేశారు.మంగళవారం ధన్వా డ ఎస్సీ బాలుర వసతి గృహ పరిశీలనకు వచ్చిన కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ను మండ లానికి చెందిన కొంత మంది రైతులు కలసి తాము కొను గోలు కేంద్రంలో విక్రయించిన ధ్యానం లో మరికల్ వేంకటే శ్వర రైస్ మిల్లు యజమాని కోత విధించినట్లు రైతులు కలెక్టర్

# డబ్బు కోసం మట్టి తింటున్నారు

**ప్రకృతి సిద్ధమైన వనరులను ధ్వంసం చేస్తూ నక్షబాటలు, పాటు కాలువలు, కుంటలను ఆక్రమిస్తే భవిష్యత్తులో భారీ వరద ముప్పు తప్పదు**

**షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు**

**రంగారెడ్డి జిల్లా మే 19: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మొదల్లగూడెంలోని సర్వే నెంబర్ 292 భూముల్లో ఆక్రమణకు గురైన నీటి పరివాహక ప్రాంతాలను షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బకాయి నర్సింలు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు కోసం మట్టి తింటున్నారు ప్రకృతి సిద్ధమైన వనరులను ధ్వంసం చేస్తూ నక్షబాటలు, పాటు కాలువలు, కుంటలను ఆక్రమిస్తే భవిష్యత్తులో భారీ వరద ముప్పు తప్పదని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు హెచ్చరించారు ప్రకృతి సిద్ధంగా వచ్చే నీటి మార్గాలను అడ్డుకోవడం మానవ మనుగడకే ప్రమాదకరమని పేర్కొన్నారు ప్రభుత్వ భూములను చౌకగా తీసుకొని నక్షబాటలు, కాలువలు, కుంటలను ధ్వంసం చేస్తూ భూ బకాసురులు డబ్బు కోసం మట్టిని అమ్ముకుంటున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఇలాంటి చర్యలు కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రజలు భారీ వరద విపత్తును ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు టీడీపీ హయాంలో పాటు కాలువలు, చెక్‌డ్యామ్‌లు నిర్మించి ప్రజలకు మేలు చేశామని, జన్మభూమి, ప్రజల వద్దకు పాలన వంటి పథకాల ద్వారా గ్రామీణాభివృద్ధికి కృషి చేశామని తెలిపారు ప్రకృతి సిద్ధమైన నీటి ప్రవాహ మార్గంలో కళాశాల నిర్మాణం చేపట్టి వరద నీటిని మళ్లించిన వారిపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కళాశాల నిర్మాణం పేరుతో ప్రభుత్వ భూముల్లోని మట్టిని తవ్వి వ్యాపారం చేయడం సిగ్గుచేటు చర్య అని మండిపడ్డారు మొదల్లగూడ వంతెన వద్ద వరద నీరు రాకుండా ఏర్పాటు చేసిన సిమెంట్ పలకలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఈఈ చంద్రప్రకాశ్‌కు సూచించారు టాటా కంపెనీకి



కేటాయించిన 40 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని ప్రభుత్వాన్ని బక్కని నర్సింలు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మామిడిపల్లి శ్రీకాంత్ రెడ్డి, గడ్డం జంగయ్య, చీకుర్తి సుదర్శన్ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ**

**రంగారెడ్డి జిల్లా మే 19: ( స్కై న్యూస్ )** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం హామీ ఇచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకటి శ్రీహరి, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, రాకేష్ రెడ్డి, వంశీకృష్ణ, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తదితరులు ప్రత్యేకంగా కలుసుకున్నారు ఈ సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై విస్తృతంగా చర్చించారు భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చినట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే



వీర్లపల్లి శంకర్ వెల్లడించారు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని మంత్రులు, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిపారు ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణ అంశాన్ని కూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రస్తావించారు ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారమవుతున్నాయని, ప్రభుత్వం సానుకూల దృక్పథంతో



ముందుకు సాగుతోందని పేర్కొన్నారు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై సీఎం స్పందన, భూసేకరణ బిల్లులు మరియు పెండింగ్ చెల్లింపులపై స్పష్టమైన హామీ ఇవ్వడం శుభ పరిణామమని వీర్లపల్లి శంకర్ అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయంగా ధన్యవాదాలు తెలిపినట్లు వెల్లడించారు.

# వృద్ధాశ్రమం,బాలసదమాన్ని ఆకస్మిక తనిఖీ

**సిబ్బంది అందుబాటులో ఉండి చూసుకోవాలి**

**సీనియర్ సివిల్ జడ్జి విద్యానాయక్**

**నారాయణపేట మే 19: (స్కైన్యూస్)** నారాయణపేట పట్టణంలోని బారం బావి దగ్గర ఉన్న వృద్ధాశ్రమం, బాలసదనం హోమ్ లను మంగళవారం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అకస్మాత్తుగా తనకి చేశారు. ఈ సందర్భంగా అందరు హోమ్ లో ఉన్నారా హాజరు పట్టికను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి వృద్ధులని ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసు కున్నారు. హోమ్ లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకి,చిల్డ్రన్స్ కి ఎలాం టి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత అధికారికి వెంబ డే తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత, త్రాగు నీరు, పరి శుభ్రత, రిజిస్టర్లను, సీసీటీవీ ఫుటేజ్ లను, మూవ్మెంట్ రిజిస్టర్స్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం



అడ్మిషన్స్ తీసుకుం టున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు రోజు కూరగాయ లు ఫ్రెష్ గా కొనుగోలు చేయ మని సిబ్బందికిఆదేశించారు. ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూసారు, బెడ్ షీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు, ఏలాంటి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచాలన్నారు. చిల్డ్రన్స్ కి మరియు వృద్దులకు అరటి పండ్లని అందజేశారు. సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా అలాగే పిల్లలు మరియు వృద్ధుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడుతూ 24 హౌర్స్ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు.

# నేటి మందుల దుకాణాల బంద్ విజయవంతం చేయాలి....

**నకిలీ మందులను అరికట్టేందుకు ఆన్లైన్ వ్యాపారాన్ని రద్దు చేయాలి.**

**నాగర్ కర్నూల్ మే 19( స్కైన్యూస్)** ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఆన్లైన్ మందుల విక్రయాలను రద్దుచేసి నకిలీ మందులను అరికట్టాలనే ప్రధాన డిమాండ్ లతో బుధవారం అఖిలభారత కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే బందును జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కెమిస్ట్ అండ్ డ్రాగిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట సాయిబాబా జిల్లా కార్యదర్శి వీరబొమ్మ సురేష్ కోశాధికారి నాగరాజు పట్టణ అధ్యక్షులు మాచిపెద్ది శ్రీనివాసులు కోరారు మంగళవారం వారు స్కైన్యూస్ తో మాట్లాడుతూ కరోనా సమయంలో విస్తృతం అయిన ఆన్లైన్ మందుల విక్రయ వ్యాపారం వల్ల రోగ నిరోధక శక్తి క్షీణించి పోయే ప్రమాదం ఉందని అదేవిధంగా వైద్య సలహాలు లేకుండా మందులను విక్రయించడం ద్వారా రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని వివరించారు. షుగర్ బిపి వంటి నిత్యవసర మందులు ఆన్లైన్ లో విక్రయించడం ద్వారా రోగులకు ప్రమాదమేనని కార్పొరేట్ మందులను ఆన్లైన్ ద్వారా విక్రయించడం ద్వారా కలిగే అనర్థాలను వారు వివరించారు వెంటనే జి ఎస్ ఆర్ 817 ను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. మందుల దుకాణాల ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందని జిల్లాలో సుమారు 3 00 మెడికల్ దుకాణాలు కొనసాగుతున్నాయని వీటిలో 1000 మందికి పైగా ఉపాధి పొందుతున్నట్లు వివరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సుమారు 4000 వరకు ఉన్న మందుల దుకాణాలలో



15 వేల మంది ఉపాధి పొందుతున్నారని రాష్ట్రంలో 41 వేల మందుల దుకాణాలు రోగులకు వైద్యుల సలహా మేరకు మందులలో విక్రయించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు సాయిబాబా వివరించారు. కార్పొరేట్ కంపెనీలకు డీప్ డిస్కౌంట్లను ఇవ్వడం వల్ల తమ వ్యాపారాలపై దెబ్బ పడిందని వివిధ కార్పొరేట్ దుకాణాలు ఎలాంటి అనుభవజ్ఞులు లేకుండానే మందులను విక్రయిస్తుంటారని దీనివల్ల రోగుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడడమే కాకుండా చిన్న చిన్న మెడికల్ షాపులు దెబ్బతింటున్నాయని తెలిపారు నకిలీ మందులను అరికట్టేందుకే బంద్ నిర్వహిస్తున్నట్లు వివరించారు

# వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

**క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి**

**నాగర్ కర్నూల్ మే 19( స్కై న్యూస్)** విద్యార్థులు వేసవి సెలవులను క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు వినియోగించుకోవాలని క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపకులు వాసా రాఘవేందర్ కోరారు మంగళవారం ప్రపంచ బ్యాడ్మింటన్ క్రీడాకారుని జంగ్ నింగ్ జన్మదినాన్ని పురస్కరించుకొని విక్టరీ షాటోకాన్ కరాటే అకాడమీలో నిర్వహించిన సైకిల్ పోటీలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను మరియు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను కనబరిచాలని కోరారు. విద్యతో పాటు క్రీడలలో మెలకువలను అధ్యయనం చేసి పోటీలలో విజేతలుగ నిలిచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని కోరారు అనంతరం గెలుపొందిన విజేతలకు క్లబ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు సంధ్యా



రాజయ్య వివాహపు దినోత్సవాన్ని పురస్కరించుకొని అందించిన ఆర్థిక సాయంతో బహుమతులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సుజాత చందులాల్ కరాటే లవ కుమార్ తో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

